రాగం : ఆనందభైరవి

తాళం :

రచన : అన్నమయ్య

సంగీతం :

గానం :

# 159. కంటి శుక్రవారము

ప॥ కంటి శుక్రవారము గడియ లేడింట

అంటి అలమేల్మంగ అండనుండే స్వామిని

కంటి శుక్రవారము గడియ లేడింట

అంటి అలమేల్మంగ అండనుండే స్వామిని

కంటి...

చ॥1 సొమ్ములన్ని కడబెట్టి సొంపుతో గోణముకట్టి

కమ్మని కదంబము కప్పు పన్నీరు

సొమ్ములన్ని కడబెట్టి సొంపుతో గోణముకట్టి

కమ్మని కదంబము కప్పు పన్నీరు

చెమ్మతోన వేష్టువలు రొమ్ముతల మొలచుట్టి

చెమ్మతోన వేష్టువలు రొమ్ముతల మొలచుట్టి

తుమ్మెద మై చాయతోన నెమ్మదినుండే స్వామిని

కంటి శుక్రవారము గడియ లేడింట

అంటి అలమేల్మంగ అండనుండే స్వామిని

కంటి...

చ॥2 పచ్చకప్పురమె నూరి పసిడి గిన్నెల నించి

తెచ్చి శిరసాదిగ దిగనలది

పచ్చకప్పురమె నూరి పసిడి గిన్నెల నించి

తెచ్చి శిరసాదిగ దిగనలది

అచ్చెరుపడి చూడ అందరి కన్నులకింపై

అచ్చెరుపడి చూడ అందరి కన్నులకింపై

నిచ్చెమల్లెపూవు వలె నిటుతానుండే స్వామిని

కంటి శుక్రవారము గడియ లేడింట

అంటి అలమేల్మంగ అండ నుండే స్వామిని

కంటి...

చ॥3 తట్టు పునుగే కూరిచి చట్టలు చేరిచి నిప్పు

పట్టి కరిగించి వెండి పళ్యాల నించి

తట్టు పునుగే కూరిచి చట్టలు చేరిచి నిప్పు

పట్టి కరిగించి వెండి పళ్యాల నించి

దట్టముగ మేనుమీద పట్టించి దిద్ది

దట్టముగ మేనుమీద పట్టించి దిద్ది

బిట్టు వేడుక మురియుచుండే బిత్తరి స్వామిని

కంటి శుక్రవారము గడియ లేడింట

అంటి అలమేల్మంగ అండ నుండే స్వామిని

కంటి శుక్రవారము గడియ లేడింట

అంటి అలమేల్మంగ అండ నుండే స్వామిని

కంటి...